


# ఏఐలో సంచలనం..
# మై స్పార్క్ అకాడమీ

మై స్పార్క్ అకాడమీ సీఈవో శ్రీకవిత పారుపల్లి యర్ర



**వనం నాగయ్య, కెరటం న్యూస్**

ఇందుగలదందు లేదని సందేహం వలదన్న మాట కృత్రిమమేధకి సరిగ్గా సరిపోతుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్... అనగానే అదేదో సాఫ్ట్వేర్ ఇంజినీర్ల భాష, మనకు సంబంధం లేదనుకుంటాం కానీ, తెల్లారి లేచిందగ్గర్నుంచీ రాత్రి పడుకునేదాకా అడుగడుగునా అది మన వెన్నంటే ఉంటోంది. ఒక వస్తువైనా, సేవ అయినా కృత్రిమమేధని అదనంగా చేర్చితే దాని విలువ ఏకంగా రెట్టింపు అవుతోంది. అందుకే... విద్య నుంచి వైద్యం వరకూ, వ్యాపారం నుంచి వ్యవసాయం వరకూ ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రమేయం లేని రంగం లేదంటే అతిశయోక్తి కాదు. పొద్దున్నే లేచి మొబైల్ చూసుకుంటారా? ఎలా తెరుస్తారు. దాన్ని..? ఫేస్ ఐడీ అయితే ముఖాన్ని చూపించి, ఫింగర్ ప్రింట్ అయితే వేలిని తాకించి అన్లాక్ చేస్తాం. మనం అలా ఒకసారి ముందు పెట్టి తీసి తెరుచుకున్న దాంతో మన పని మనం చేసుకుంటాం కానీ ఆ కాసేపట్లో ఫోనులోపల ఎంత పని జరుగుతుందో తెలుసా? ఫోన్ ని తెరిచేందుకు వాడే ఫేస్ ఐడీ ఎదురుగా ఉన్న ముఖాన్ని త్రీడీలో చూస్తుంది. ఆ ఒక్క క్షణంలోనే మనకు కన్పించకుండా దానినుంచి 30వేల ఇన్ఫ్రా రెడ్ చుక్కలు ముఖంమీద పడి ఫొటో తీస్తాయి. ఫోన్ ని ముఖం వెంటనే మెషీన్ లెర్నింగ్కు సంబంధించిన అల్గారిథమ్స్ రంగంలోకి దిగి అప్పటికే ఫోనులో స్కాన్ చేసి స్టోర్ చేసి పెట్టిన మన ఫొటోనీ ఇప్పుడు తీసిన ఫొటోనీ పోల్చి చూసి అవునో కాదో చెబుతాయి. దాన్నిబట్టి అన్లాక్ అవ్వొచ్చా లేదా అన్నది నిర్ణయించుకుంటుంది ఫోను. ఈ పని మొత్తం జరిగేది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)తోనే. అందుకే మారిన కాలానికి అనుగుణంగా ప్రస్తుతం వివిధ దేశాలలో సాఫ్ట్వేర్ ఉద్యోగులుగా రాణించాలంటే ఇంజనీరింగ్ విద్యార్థులకు ఏఐపై పట్టుండాలన్న ఒక మంచి ఆశయంతో ఖమ్మం విజయ ఇంజనీరింగ్ కాలేజీలో ఐఏలో సంచలనంగా దూసుకెళుతున్న మై స్పార్క్ అకాడమీ సౌజన్యంగా విద్యార్థులకు హై అడ్వాన్స్డ్ కోర్సులను పరిచయం చేయడమే కాకుండా ఏకంగా ఏడు రకాల నూతన యాప్స్ను సృష్టించారు.

- ఖమ్మం విజయ ఇంజనీరింగ్ కాలేజీలో వినూత్న మేధో సంపత్తి
- ఏడు ప్రత్యేక యాప్లను సృష్టించిన 'విజయ' విద్యార్థులు
- ఒక్క తెలుగులోనే కాక వివిధ భాషల్లో అందుబాటులో ఉండేలా యాప్ల సృష్టి
- 'విజయ' విద్యార్థుల ఆవిష్కరణలకు అబ్బురపడిన స్పీడ్లాబ్స్ సీటీఓ హర్షసింగ్, ఫాతిమా
- నూతన ఆవిష్కరణకు కేరాఫ్ విజయ ఇంజనీరింగ్ కాలేజీ..పారుపల్లి ఉషాకిరణ్కుమార్

MY SPARK
ACADEMY








**విజయ ఇంజనీరింగ్ కాలేజీలో ఏఐలో వినూత్న మేధో సంపత్తి**

"విజయ ఇంజనీరింగ్ కళాశాలలో జెన్ ఏఐ టూల్స్ ఉపయోగించుకొని వివిధ రకాల రియల్ ట్కెం ప్రాజెక్ట్స్" ఆవిష్కరించారు. మొత్తం ఏడు టీంలుగా విద్యార్థులు ఏడు రకాల యాప్‌లు సృష్టించి అందరి మన్ననలు అందుకున్నారు. విజయ ఇంజనీరింగ్ కళాశాల, మైస్పార్క్ అకాడమీతో ఒప్పందం చేసుకొని గత నెల రోజుల నుండి బీ టెక్ చివరి సంవత్సరం విద్యార్థులకు ఏఐ మరియు జెన్ ఏఐ కోర్సు మీద ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులు నిజ జీవితంలో విద్యార్థులకు మరియు సామాన్య ప్రజలకు ఉపయోగపడేలా ఏడు రకాల రియల్ ట్కెం ప్రాజెక్ట్స్ జెన్ ఏఐ టూల్స్ ఉపయోగించుకొని అభివృద్ధి చేశారు. అందులో ప్రధానంగా విద్యార్థులు చేసిన యాప్స్ 1)ట్రావియో-ట్రావెల్ మేనేజ్మెంట్ సిస్టం,
2)కెరీర్ గురు-కెరీర్ గైడెన్స్ సిస్టం,
3)టాస్క్ బడ్డీ-ట్కెం మేనేజ్మెంట్ సిస్టం,
4)జన్వి-లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టం,
5)స్టడీ ఐక్యూ- లెర్నింగ్ మేక్స్ ఈజీ,
6)నేక్సోరా విజన్-కెరీర్ కోచ్,
7)విజి ట్కెం.- ట్కెం మేనేజ్మెంట్ సిస్టంను రూపొందించారు.

కాగా ఈ అప్లికేషన్స్ మీద సోమవారం విద్యార్థులు ప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికీ హర్ష సింగ్ సిటిఓ, స్పీడ్ ల్యాబ్స్ మరియు ఫాతిమా ప్రాజెక్ట్స్ కి జడ్జిగా వ్యవహరించడం జరిగింది.

హర్ష సింగ్ మట్లాడుతు ఈ విద్యార్థులందరూ టాప్ ఎంఎన్‌సీలో ఉద్యోగాలు పొందేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయన్నారు. అలాగే మై స్పార్క్ అకాడమీ సీఈవో శ్రీకవిత పారుపల్లి యర్ర విద్యార్థులు ఈ ప్రాజెక్ట్స్ చేయడానికి చాలా కృషి చేశారు. పారుపల్లి ఉషా కిరణ్ కుమార్ మాట్లాడుతూ నిజ జీవితంలో విద్యార్థులకు మరియు సామాన్య ప్రజలకు ఉపయోగ పడే యాప్స్ చేయడం చాలా అభినందనీయని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ఛైర్ పర్సన్ పారుపల్లి విజయలక్ష్మి, ప్రిన్సిపల్ డాక్టర్ వి. చిన్నయ్య, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అయేషా తరుణం, డీన్. డాక్టర్ శ్రీనివాస్, ఏవో డాక్టర్ ఫరీద్ బాబా, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నూతన యాప్స్‌ను సృష్టించిన 7 టీంలకు చెందిన విద్యార్థులు తమకు ఏఐలో ప్రత్యేక శిక్షణ ఇచ్చి నూతన ఆవిష్కరణలకు మార్గం చూపిన మైస్పార్క్ అకాడమీ, విజయ ఇంజనీరింగ్ కళాశాలకు కృతజ్ఞతలు తెలిపారు. వీరి అద్భుత ప్రతిభను గుర్తించేందుకు ప్రముఖ సంస్థ స్పీడ్ లాబ్స్ సీటీఓ హర్షసింగ్‌తో పాటు ఫాతిమా ఇద్దరూ జడ్జిలుగా పాల్గొని విద్యార్థుల ఆవిష్కరణలను అభినందించమే కాక ఈ విద్యార్థులకు ఏఐలో బంగారు భవిష్యత్తు ఉందని కితాబిచ్చారు.

**బహుముఖ ప్రయోజనకారిగా నూతన యాప్స్ ప్రత్యేకత**

మై స్పార్క్ అకాడమీ ద్వారా ప్రత్యేకంగా శిక్షణ పూర్తి చేసుకున్న 'విజయ' విద్యార్థులు నిజ జీవితంలో విద్యార్థులతో పాటు సామాన్య ప్రజలకు ఉపయోగపడేలా ఏడు రకాల రియల్ ట్కెం ప్రాజెక్ట్ జెన్ ఏఐ టూల్స్ ఉపయోగించుకొని అభివృద్ధి చేదయం గొప్పవిషయమని జడ్జిగా విచ్చేసిన హర్షసింగ్, ఫాతిమా అభినందనలు తెలిపారు. ప్రధానంగా విద్యార్థులు చేసిన యాప్స్ ప్రత్యేకతను ఒక సారి పరిశీలిస్తే... 1)ట్రావియో-ట్రావెల్ మేనేజ్మెంట్ సిస్టంలో భాగంగా ఈ యాప్ ఉపయోగకరంగా ఉంటుంది. ముఖ్యంగా ఏఏ ప్రదేశాలకు వెళ్లాలన్నా, అక్కడి పరిస్థితులను అధ్యయనం చేసేలా గైడ్ చేస్తుంది. టూరిజం, ప్రయాణాల్లో ఇది చాలా కీలకమైన యాప్‌లా ఉంటుంది.

2)కెరీర్ గురు-కెరీర్ గైడెన్స్ సిస్టంలో భాగంగా విద్య పూర్తయిన తరువాత ఒక గైడ్‌లా ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు దిక్సూచీలా ఉంటుంది.కెరీర్‌లో ఎలాంటి అవకాశా లుంటాయి, ఎలా, ఎక్కడ కెరీర్‌కు సంబంధించిన అవకాశా లుంటాయో సవివరంగా వివరిస్తుంది.

3)టాస్క్ బడ్డీ-ట్కెం మేనేజ్మెంట్ సిస్టంలా పనిచేసే ఈ యాప్ నిజానికి ప్రతీ ఒక్కరికీ అవసరమే. ఎందుకంటే జీవితంలో ఎంతో విలువైన సమయం విలువ తెలిసేలా రూపొందించిన ఈ యాప్‌తో సకాలంలో పనులు చక్కబెట్టుకునేలా, ఒక అలారంలా పనిచేస్తుంది. 4)జన్వి-లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టంలా ఈ యాప్ పనిచేస్తుంది. ప్రధానంగా జెన్‌వీ జనరేషన్ కోసం ఈ యాప్ ఉపయోగ కరంగా ఉంటుంది. దీంతో స్మార్ట్ లర్నింగ్ యాప్‌గా ఈ యాప్ గుర్తింపు పొందుతుంది. 5)స్టడీ ఐక్యూ- ఈజీ లెర్నింగ్ మేక్స్‌లా ఈ యాప్ ఉంటుంది. మానసిక ఒత్తిడిని జయించేలా, ఉన్నత విద్యకు ఆవుట్ ఆఫ్ కాలజే ట్కెంలో ఈ యాప్ విద్యార్థులకు ఒక గైడ్‌లా చాలా ఉపయోగప డుతుంది. ఉపాధ్యాయులు, అధ్యాపకులు అందుబాటులో లేని సమయంలో ఈ యాప్ చాలా కీలకమైందిగా పనిచేస్తుంది. 6)నేక్సోరా విజన్-కెరీర్ కోచ్‌లా ఈ యాప్ పనిచేస్తుంది. పూర్తిగా లర్నింగ్ సిస్టంలా మల్టీ లాంగ్వేజెస్‌లో(బహు భాషల్లో) ఈ యాప్ రూపొందించిడం విజయ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థుల అద్భుతమైన ఆవిష్కరణగా ఈ యాప్ గుర్తింపు పొందింది. ఇక చివరిగా 7)విజి ట్కెం.- ట్కెం మేనేజ్మెంట్ సిస్టంను రూపొందించారు.ఈ యాప్ కూడా సమయం విలువను తెలుపుతూ సమయానికి ఏం చేయాలన్న కీలకమైన గైడ్‌లా ఈ యాప్ పనిచేస్తుంది. ఇలా ఇంద్రధనస్సుల్లోని ఏడు రంగుల్లా ఏడు రకాల మానవ ఉపయోగకరమైన ఏడు కొత్త యాప్స్‌ను సృష్టించిన విజయ విద్యార్థులకు అభినందనలు అందుతున్నాయి.



మాట్లాడుతున్న మై స్పార్క్ అకాడమీ సీఈవో శ్రీకవిత పారుపల్లి యర్ర...

